నవతెలంగాణ

వరంగల్

సోమవారం | ఏప్రిల్ 22, 2024 | www.navatelangana.com

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర పొందాలి

జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య

వరంగల్ : కొనుగోలు కేంద్రాలలో అమ్మి రైతులు మద్దతు ధర పొందాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు జిల్లాలో 207 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండగా, 188 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయ్యాయని, అందులో 40కేంద్రాల నుండి ధాన్యం సేకరించినట్టు కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. ఇప్పటి వరకు 505 రైతుల నుండి 3131.580 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ప్రస్తుతం అన్నిచోట్ల అకాల వర్షాలు పడుతుండటంతో అన్ని కేంద్రాలలో సరిపడా టార్పాలిన్ కవర్‌లు అందుబాటులో ఉన్నాయని, అకాల వర్షాల దష్ట్యా ఇంకా అవసరమగు చోట్ల సరిపడు టార్పాలిన్ కవర్‌లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు.

ధాన్యం కొనుగోలులో జాప్యం చేయొద్దని, వెంటవెంటనే ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. 100 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయా లనీ డీఆర్ డీ ఓ, డీసీ ఓ, ఎంఈపీ ఎంఏ,డీఏఓ 2 క్షేత్ర స్థాయిలో ధాన్యం కొనుగోలు పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను తహసిల్దారులను నియమిస్తూ ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోళ్లను పర్యవేక్షించాలని ఆదేశించారు.

తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎలాంటి కోతలు పెట్టొద్దని కలెక్టర్ ఆదేశించారు. నిన్న కురిసిన వర్షాలలో జిల్లాలో ఎక్కడ ధాన్యం ఎక్కువగా తడ వలేదని, అయిన ను అదనపు కలెక్టర్ (రెవిన్యూ), డీసీఎస్ఓ, డీసీ ఎస్ఓ, ఎల్, డీఎంసీఎస్ సీ, డీఆర్ డీఓ,డీఏఓ, డీసీఓ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు అధైర్య పడొద్దని, కొనుగోలు కేంద్రాలలో ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారుల వద్ద మోసపోకుండా ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సమస్యలుంటే కంట్రోల్ రూమ్ నెంబర్ 7995050785కు సంప్రదించాలన్నారు.



కంఠమహేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కంఠమహేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం గౌడ కులస్తుల ఆధ్వర్యం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కంఠ మహేశ్వరస్వామి సమేత సురమాంబ వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ విగ్రహాలను పూజారులు ప్రతిష్ఠించారు. అనంతరం విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తీగల వీరస్వామి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు పుల్లూరి సారయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు రంగు జనార్ధన్‌గౌడ్, రంగు కుమార్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగు కుమారస్వామి, దయాకర్‌గౌడ్, శ్రావణ్ గౌడ్, వడ్డీ వెంకన్న గౌడ్, చిర్రా శేఖర్ గౌడ్, రంజిత్ గౌడ్, కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

రియల్టర్ల నుంచి న్యాయం జరిపించాలి

విలేకరుల సమావేశంలో బాధితుడి వేడుకోలు

నవతెలంగాణ-గీసుగొండ

భూముల కొనుగోలు, విక్రయాల్లో పెట్టుబడి పెట్టిన తనకు రియల్టర్ల నుంచి డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలని బాధితుడు నాసం సత్యనారాయణ కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొనాయమాకుల మాజీ సర్పంచ్ దోలె చిన్ని, వరంగల్ మహానగర పరిధిలోని 16వ డివి జన్‌కు చెందిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు తనతో డబ్బులు కట్టించుకుని నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో మాట్లా



డుకున్నప్పటికీ వాయిదాలు వేస్తూ కాలం వెళ్లదీస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నా డబ్బులు నాకు ఇవ్వాలని అడిగితే చంపుతామని బెదిరింపులకు పాల్పడు తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు. రిలయర్టర్ల నుంచి తన డబ్బులు ఇప్పించి నాకు న్యాయం చేయాలని పోలీసులను కోరారు.



మృతదేహానికి నాయకుల నివాళి

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన లావుడ్య యాకుబ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మరణించగా మృతుని పార్థివదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి మతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి,మాజీ వార్డ్ నెంబర్ కందుల సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు జెటోత్ నరసింహ నాయక్, మండల సహాయ కార్యదర్శి జంగిలి రాజ్ కుమార్, అజ్మీర రాజు, ఆరే సంపత్ కుమార్,వల్లే రవి, మహంకాళి నరేష్, జాటోత్ బాలు, జాటోతు రామకోటి, జాటోతు రాజు, అంగోతు రాజు, మద్దూరుమొగిలి, యమ్మ కొమురయ్య పాల్గొన్నారు.



ఘనంగా స్మైల్ డీజీ స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హన్మకొండ రెడ్డి కాలనీలోని స్మైల్ డిజి స్కూల్ 13వ వార్షికోత్సవ వేడుకలను హన్మకొండ పెట్రోల్ పంపు ఏరియాలోని టీటీడి కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మండ శ్రీనివాస్ మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ పేరెంట్స్ సహకారంతో దినదిన అభివద్ధి చెందుతూ ముందు ముందుకు స్మైల్ డిజి స్కూల్ దూసుకుపోతుంది అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిభ కన బరిచిన విద్యార్థులకు బహుమతులు అందించడంతోపాటు సర్టిఫికెట్స్ అందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ పావని, వైస్ ప్రిన్సిపాల్ కె. తివేణి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బల్దియా ప్రజావాణి రద్దు

బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్‌అశ్వినీ తానాజీ వాఖడే నేడోక ప్రకటనలో తెలిపారు. లోకసభ ఎన్నికలను సందర్భంగా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు జీడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రావద్దని కమిషనర్ కోరారు.

పార్క్‌లేన్‌లో కల్తీ మద్యం

కింగ్ ఫిషర్ బీర్‌లో ఇనుప తీగలు


లబోదిబో అంటున్న మద్యం ప్రియులు..

గతంలోనూ టాస్క్ ఫోర్స్ దాడులు

రూ.2లక్షలకు పైగా కల్తీ మద్యం పట్టివేత..

తీరుమారని ఆయా షాపుల యాజమాన్యం

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు



నవతెలంగాణ-హసన్‌పర్తి

వరంగల్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పలు వైన్ షాపులలో కాలం చెల్లిన, కల్తీ మద్యం విక్రయాలు యదేచ్ఛగా కొనసాగుతున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏకంగా వైన్ షాపులలోనే కాలం చెల్లిన డేట్ బీర్ లతో పాటు వైన్, కల్తీ మద్యం అమ్మకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నప్పటికి సంబంధిత శాఖ అధికారులు పట్టింపు లేని తనంతో వ్యవహరిస్తూ కాసులు దండుకుంటున్నారని ఆరోపణలున్నాయి. గతంలో నగర పరిధిలోని పలు పార్క్ లేన్ వైన్ షాపులలో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి రూ.2 లక్షలకు పైగా కాలం చెల్లిన బీర్ సీసాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. అయినప్పటికీ ఆయా యజమాన్యాల తీరు మారకపోవడం పై మద్యం ప్రియులు ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ క్రమంలోనే ఆదివారం కేయు క్రాస్ రోడ్ లోని పార్క్ లేన్ వైన్ షాపులో ఓ మద్యం ప్రియుడు ఎక్కువ మొత్తంలో బీర్ సీసాలను కొనుగోలు చేసి పార్టీ చేసుకునేందుకు సిద్ధమయ్యారు. మద్యం సేవించేందుకు కింగ్ ఫిషర్ బీర్ ఓపెన్ చేశాడు. ఇంకేముంది వారు కొనుగోలు చేసిన బీరు సీసాలో చిలుము పట్టిన ఇనుప తీగను చూసి దిగ్భ్రాంతికి గురికావడం మద్యం ప్రియుల వంతు అయ్యింది. డబ్బులు పెట్టి ఖరీదు చేసిన మద్యం సీసాలో చిలుము పట్టిన తీగను చూసిన ఆ మద్యం ప్రియుడు సంబంధిత యజమానికి ఫోన్ చేసి సమాచారం అందించాడు. దీంతో సంబంధిత యజమాని పట్టింపులేని తనంతో వ్యవహరించడమే కాకుండా మీకు కావాలంటే మరో బీరు సీసా ఉచితంగా ఇస్తాను అంతేకానీ మేము చేసేది ఏమీ లేదంటూ చేతులెత్తేశాడు. ఈ విషయంలో సంబంధిత కంపెనీపై దావా వేసుకోండి మేము మీకు సహకరిస్తామని ఉచిత సలహా ఇచ్చాడు. ప్రభుత్వం టెండర్ ద్వారా దక్కించుకున్న మద్యం షాపులో ఇలాంటివి సర్వసాధారణమైనవేనని సమాధానం చెప్పడంతో మద్యం ప్రియుడు అవాక్కయ్యాడు. ఇంకేముంది మద్యంప్రియుడు మండిపడుతూ ఈ విషయంపై నేను వినియోగదారుల ఫోరంలో దావా వేస్తానని ఖరాకండిగా చెప్పాడు. దీంతో సంబంధిత యజమాని నీవు ఏమైనా చేసుకో, ఎక్కడైనా ఫిర్యాదు చేసుకో అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్పి చేతులు దులుపుకున్నాడు. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న మద్యం ప్రియుడు సోషల్ మీడియాలో తనకు జరిగిన అన్యాయాన్ని పోస్ట్ చేస్తూ వైరల్ చేయడం మద్యం ప్రియులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సీరియస్ గా తీసుకొని ఆయా వైన్ షాపులలో అక్రమంగా విక్రయిస్తున్న కాలం చెల్లిన మద్యం సీసాలతో పాటు కల్తీ మద్యాన్ని విక్రయించే షాపులపై దాడులు జరిపి ఆయా షాపులు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అంతేకాకుండా మద్యం విక్రయాలలో నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఆయా షాపుల యజమానుల షాపుల లైసెన్సులను రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని కాపాడాలని, ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని వినియోగదారుల ఫోరం ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, మద్యం ప్రియులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

పిల్లలపై వీధి కుక్కల దాడి

-ప్రజల భయభ్రాంతులకు గురిచేస్తున్న వీధి కుక్కలు

-అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-ఖానాపురం

రోడ్లపై ఆడుకుంటున్న చిన్నారులపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో నెలకొంది. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. వీధులలో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ.. ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో గ్రామ ప్రజలపై కోతుల దాడి మరువకముందే ప్రస్తుతం కుక్కల స్వైర విహారం లో పిల్లలు దాడికి గురవుతున్నారని పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధులలో పదుల సంఖ్యలో కుక్కలు గుంపులుగా ఉండి పాదాచారులను ఆందోళనకు గురి చేస్తున్నాయని వెల్లడించారు. గుంపులుగా ఉన్న వీధి కుక్కలు రోడ్లపై వెళ్లే వాహనదారులను సైతం వెంటపడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. పాఠశాలలకు వేసవి సెలవులు రావడంతో రోడ్డుమీద ఆడుకోవాలంటే పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారని, కాగా పిల్లలు ఆడుకునే సమయంలో వీధి కుక్కలు వెంటపడి గాయపరిచాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. ఆదివారం పిల్లలతో కలిసి ఆడుకుంటున్న తరుణంలో ఇద్దరు పిల్లలపై కుక్కలు దాడి చేసి గాయపరచగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తల్లిదండ్రులు పేర్కొన్నారు. వీధులలో తిరిగే కుక్కల సైతం పలు వ్యాధులు వ్యాపించి అందవికారంగా దర్శనమిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాలలో వీధి కుక్కల, కోతుల సంఖ్య పెరిగిపోయి గ్రామ ప్రజలను ప్రశాంతంగా ఉంచడం లేదని వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలలో కుక్కల, కోతుల పై నియంత్రణ చర్యలు చేపట్టి గ్రామస్తులను కుక్కల,కోతుల దాడుల నుండి కాపాడాలని కోరుచున్నారు.



కంఠమహేశ్వరస్వామి ఆలయంలో..

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో నూతనంగ నిర్మించిన కంట మహేశ్వర స్వామి, వనం మైసమ్మ, ఎల్లమ్మ గుడి ఆలయాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌడ కుల బాంధవులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, ఎస్టీసెల్ అధ్యక్షులు భాస్కర్,సొసైటీ డైరెక్టర్ జూలపెల్లి గంగాధరరావు, గ్రామ అధ్యక్షులు కుసం రాంచందర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్‌రావు, నాయకులు మేచినేని మాధవరావు, కంటేం సుధాకర్, జుల్లపెల్లి సురేందర్ రావు మండ రవి, గరుగు రాజు,వంగ సాయికష్ణ, బొట్ల కనుకరాజు, బొట్ల వెంకన్న, జంగ సాంబయ్య, గౌడ కుల భాంధవులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాలయ పునర్నిర్మాణం కోసం సహాయం చేస్తా

మండల కేంద్రంలో గల పురాతన శివాలయ పునర్నిర్మాణం కోసం కషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. పురాతన శివాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శివుడినే దైవంగా భావిస్తూ నిత్యం పూజలు చేస్తున్న కక్కెర్ల ఐలయ్యను గుడికి సంబంధంచిన చరిత్ర వివరాలు అడిగి తెలుసుకుని పునర్నిర్మాణానికి తనవంతు సహకారం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ రావు, ఎంపీటీసీ మహేంద్ర, మాజీ ఉప సర్పంచ్ జనార్ధన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు పెంచాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-రాయపర్తి

పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు పెంచేలా కార్యకర్తలు పాటుపడాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు కొనసాగేలా పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అసెంబ్లీ ఫలితాలు నిరాశకు గురిచేశాయని భావించ కుండా రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపించాలన్నారు. తాము ప్రజల్లో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు మేలు జరిగేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. తాము అభివద్ధి, సంక్షేమం విషయంలో ఎక్కడా రాజీ పడలేదు అన్నారు. ప్రజల శ్రేయస్సునే బీఆర్ఎస్ కోరుకుంటుందని చెప్పారు. కార్యకర్తలు ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ స్పూర్తిని చూపెట్టాలి అన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి

కొత్తూరు గ్రామ మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి కూతురు, తీర్మాలాయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దొంతరాబోయిన అంజయ్య కూతురు, ఊకల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పొలాస యాకయ్య కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



నల్లబెల్లం, పటిక స్వాధీనం

నవతెలంగాణ -నెక్కొండ

మహారాష్ట్రలోని బల్లర్షా ప్రాంతం నుంచి అక్రమంగా రైలులో నల్లబెల్లం, పటిక రవాణా చేస్తుండగా నెక్కొండ రైల్వే స్టేషన్ ముందు ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకొని బెల్లం, పట్టికను స్వాధీనం చేసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కేప్ల తండా ప్రాంతానికి చెందిన భూక్య సోమ్లా అక్రమంగా నెక్కొండ రైల్వే స్టేషన్ వద్ద ఉండగా రూ.31,500 విలువైన 75కేజీల నల్లబెల్లం, 10కేజీల పట్టికను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం. మహేందర్ తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగిన గుణపాఠం చెప్పాలి



నవతెలంగాణ-గీసుగొండ

దళితుల పట్ల విషం చిమ్ముతున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు లోకసభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని టీపీసీసీ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాదె దయాకర్ అన్నారు. మండలంలోని కోనాయిమాకుల సదాశివ ఫంక్షన్ హాల్‌లో వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ దుపాకీ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గాదె దయాకర్ మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ ఎస్సీ విభాగం వారు నిర్వహిస్తున్న దళిత ఆత్మగౌరవ సభ ఈ నెల 23వ తేదీన ఉదయం 9 గంటలకు గీసుగొండ కోనాయిమాకులలోని పిఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించబడుతుందని పరకాల నియోజకవర్గ దళితులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, వరంగల్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి కడియం కావ్య పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురరెడ్డి, దళిత నాయకులు మాజీ ఎంపీపీ జన్ను మల్లయ్య, దళితరత్న కేదాసి మోహన్,నాగరపు స్వామి,గొర్రె రాజు,పోలేపాక శ్రీనివాస్, వల్లెం సుధాకర్, కొమ్ము శ్రీకాంత్, నమిండ్ల కిల్మెంట్, ల్యాదెలా చిన్ని, కష్ణం రాజు, రాజేష్, వడ్డేపల్లి శ్రీని వాస్, ఇనుముల నాగేశ్వర్‌రావు, సుధాకర్, జన్ను రాజు, బిర్రు ప్రసాద్, శ్యామ్ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని టి. సోమారం, జమాల్ పురం, నారాయణపురం గ్రామాల నుంచి ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వేంకటేశ్వరరావు, ఐనవోలు దేవస్థాన మాజీ డైరెక్టర్ బండి సాయిలు, బండి సారయ్య, దుడ్డు నాగరాజు, పిడుగు రమేష్‌లు చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ అనిల్ రావు, నాయకులు జిల్లా కనుకయ్య,కొమురయ్య, సాయికృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా విజ్ఞాన భారతి 36వ వార్షికోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయం 36వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నత్యాలు, కళా ప్రదర్శనలు, ఇంద్రజాలం, మిమిక్రీ ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి.పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొదట జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల పూర్వ విద్యార్థి తొర్రూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పిల్లల రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు బాల్యం నుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకై నిరంతరం ప్రయత్నించాలన్నారు. గ్రామీణ పాఠశాలలు తక్కువ ఫీజులతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నాయని కొనియాడారు.గౌరవ అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి మహబూబాబాద్ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గటిక రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యను స్థానిక పాఠశాలల్లోనే చదివించడం వలన పిల్లలపై ఒత్తిడి ఉండదన్నారు. పాఠశాల వ్యవస్థాపకులు కుడికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 20ఏళ్లు మిగిలిన జీవితమంతా ఆనందంగా జీవించొచ్చు అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో, తక్కువ ఫీజులతో గుణాత్మక విద్యను అందజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కాట్రోజు మౌనిక రాజు, ముద్రబోయిన సుభాషిని వాసు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నాయకులు ఓరుగంటి శ్రీనివాస్, నాయకులు చెవులపెల్లి చలపతి రావు, పల్లెపాటి రతన్‌రావు, గురువారావు, మాజీ ఉపసర్పంచ్ ధర్సోజు దేవేందర్, పిఆర్టియు మండల ప్రెసిడెంట్ భూక్యరాములు, పూర్వ విద్యార్థులు అప్పని విజయ్, పంజ శ్రీనివాస్, ముద్రబోయిన ప్రశాంత్, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనాత్మక ప్రయోగాలు చేయాలి

కుడా మాజీ చైర్మన్, మాస్టర్‌జీ విద్యాసంస్థల చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు పరిశోధనత్మక ప్రయోగాలు చేయాలని కుడా మాజీ చైర్మెన్, మాస్టర్‌జీ విద్యాసంస్థల చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజు సూచించారు. ఆదివారం వికాస్ మాస్టర్జీ హై స్కూల్‌లో కిండర్ గార్టెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్ని ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగంరెడ్డి సుందర్‌రాజు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రపంచంలో ప్రతి విద్యార్థిలో కూడా ఏదో ఒక నైపుణ్యం దాగి ఉంటుందని, అది వెలికి తీయగలిగితే వారి జీవితం అభివద్ధిబాటలో సాగుతుందన్నారు.



విద్యార్థులను చిన్నప్పుడే వారి యొక్క ఆసక్తిని, నైపుణ్యతను గుర్తించి అన్ని రంగాలలో వారు రాణించేలా తీర్చిదిద్ది మంచి పౌరులను తయారు చేయడమే మాస్టర్జీ విద్యాసంస్థల లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాగి వాణి పాఠశాల వార్షిక నివేదికను విద్యార్థుల తల్లి దండ్రులకు నివేదించారు. ప్రతి విద్యార్థిలో వారి సామర్థ్యాలను పెంపొందించామని, వారి మార్కులను కాకుండా వారి యొక్క వ్యక్తిగత వికాసాన్ని మాస్టర్జీ వికాస్ స్కూల్‌లో వికసింప చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే టోపీలను ధరింపచేసి పత్రాన్ని అందించారు, విద్యార్థుల ప్రసంగాలు, డాన్స్‌లు, నాటికలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో డైరెక్టర్ ఆశ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ కే. శ్రీ దేవి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అచ్చ సుదర్శన్ సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీనివాస్‌రెడ్డి, రాధ, అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణిలు సరస్వతీమాతాకు పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధ మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోనే చర్లపల్లి ప్రాథమిక పాఠశాల కార్పొరేట్ పాఠశాలకు దీటుగా పని చేస్తుందని ప్రశంసించారు. విద్యార్థులు బాగా చదువుతున్నారని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించినట్లయితే విద్య తప్పకుండా వస్తుందని అన్నారు. అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రతిభను గుర్తించడానికి విద్యార్థులచే, పిల్లల తల్లిదండ్రులచే సభా వేదిక మీదనే మాట్లాడించి ఆ పాఠశాల, ఉపాధ్యాయుల ఏ విధంగా చదువు చెపుతున్నారని తల్లిదండ్రుల ద్వారా విద్యార్థుల ద్వారా తెలుసుకొని ఉపాధ్యాయులను విద్యార్థులను, తల్లిదండ్రులను అభినందించారు. ప్రయోగాత్మకంగా విద్యనభ్యసిస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పాఠశాలలకు ఉపాధ్యాయులను పంపి స్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థునీ విద్యార్థులతో సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు డ్యాన్సులు, నాటకీకరణ నేర్పించిన విద్యా వాలంటీర్లు పరిషవేణి జ్యోతి, బాబురావులను ఘనంగా సన్మానించారు. అనంతరం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల యాన్యువల్ డే సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రీ స్కూల్ సర్టిఫికెట్ అందించి వారిని, అంగన్వాడీ టీచర్స్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు పోలంపల్లి విజేందర్, నిగ్గుల శ్రీదేవి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ కందికట్ల రమ, విద్యా వాలంటీర్లు పరీక్ష వేణి జ్యోతి బాబురావు,అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ నందిపాటి సంధ్య, తాళ్లపల్లి మంజుల, శీలం సరిత, ఆయాలు అరుణ, సుశీల, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఈ నెల 24న మడికొండలో సీఎం బహిరంగ సభ

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

ఈ నెల 24న మడికొండలో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ, కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమావేశం ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 24న మడికొండలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొనే వరంగల్ పార్లమెంట్ జన జాతర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని డివిజన్ అధ్యక్షులు ప్రతి డివిజన్ నుండి 1000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ముఖ్యమంత్రి సభలో పాల్గొనేల చేయాలని అన్నారు.బీజేపీ లాంటి మతతత్వ పార్టీ నుండి దేశాన్ని కాపాడుకోవాలని, బీజేపీ పదేండ్ల పాలనలో తెలంగాణాకు చేసిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. బీజేపీ నాయకులు మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో వరంగల్ ఎంపీగా డాక్టర్ కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు కూచన రవళి, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, ఎస్సీ డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, నల్ల సత్యనారాయణ, బొంత సారంగం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఉప్పు రాజు

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన ఉప్పు రాజును ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు బొజ్జంకి పూర్ణాచారి ప్రకటించారు. రాజు గతంలో జిల్లా ఓబీసీ కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా పని చేశారు. పార్టీ పటిష్టతకు చేసిన కషిని గుర్తించి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పూర్ణచారి, ఉపాధ్యక్షులు రాయరాకుల మొగిలికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

సోషల్ మీడియా మాధ్యమాలను వినియోగించుకోవాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మ్యానిఫెస్టోలోని 5 న్యాయసూత్రాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కావ్య

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు, నాయకులు ఇప్పటి నుంచే సమాయత్తమవుతూ సోషల్ మీడియా మాధ్యమాలను వినియోగించుకుని కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్, హన్మకొండ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి కేతిడి దీపక్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్‌స్థాయి సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలన్నారు. టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి నవీన్ పెట్టేం మాట్లాడుతూ కార్యకర్తలందరూ ఇప్పడి నుండే ఎన్నికలకు సమాయత్తం కావాలని, సోషల్ మీడియా డివిజన్ కమిటీలు, డివిజన్ అనుబంధ సంఘాల కమిటీలతో సన్నద్ధం చేసుకోవాలని సూచించారు.

యువ న్యాయం, రైతు న్యాయం, నారి న్యాయం, శ్రామిక న్యాయం, సమన్యాయం, ప్రచార కమిటీ, సోషల్ మీడియా, మీడియా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యా మాట్లాడుతూ మ్యానిఫెస్టోలోని 5న్యాయ సూత్రాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని, మహిళా న్యాయంలో భాగంగా కేంద్ర



ఉద్యోగాల్లో మహిళలకు 50శాతం, మహిళలకు ఏడాదికి లక్ష రూపాయలు అందించడం, మహిళా ఉద్యోగులకు హాస్టల్స్ సంఖ్య రెట్టింపు, మహిళా హక్కుల సాధన, మహిళల అభివద్ధి, సాధికారత, చైతన్యం పెంపునకు మేనిఫెస్టో ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఈ అంశాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని సూచించారు. తనను గెలిపిస్తే వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తానని అన్నారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రచార రథాలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్‌రావు, ఈవీ శ్రీనివాస్‌రావు,

టిపిసిసి ఎస్‌సి. డిపార్టుమెంటు కో-ఆర్డి నేటర్ ఏం.పి. ఆనంద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, ఇనుగాల మానస రాంప్రసాద్, బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సోషల్ మీడియా డివిజన్ అధ్యక్షులు మండల అధ్యక్షులు, నియోజకవర్గ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు జీరో విద్యుత్ బిల్లులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాలను అమలు చేసిందని, ఎన్నికల కోడ్ ముగిశాక మిగిలిన పథకాలను అమలు చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఒంటేరు వనమ్మ వీరస్వామి, ఉప సర్పంచ్ అజ్మీరా జోయి, పిఎసిఎస్ డైరెక్టర్ వాంకుడోత్ సదర్ లాల్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వాంకుడోత్ చరణ్, ఉపాధ్యక్షులు బాబు శీను, వివో మాజీ అధ్యక్షులు తరాల సమ్మక్క, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్‌తో పాటు పలువురు ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివద్ధి చెందుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, అభివద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన



నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు పాత, కొత్త తేడా లేకుండా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి మాజీ సర్పంచ్ లు అబ్బు ప్రకాష్ రెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి, హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్, నాయకులు మారపల్లి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏరుకొండ శంకర్, వాంకుడోత్ జగన్ పాల్గొన్నారు.

తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

రైతులు అధైర్య పడొద్దు : జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అకాలవర్షంతో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడొద్దని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. ఆదివారం యాసంగి 2023-24 పంట కాలంకు సంబంధించిన వారి ధాన్యం కొనుగోళ్ళపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అకస్మాత్తుగా కురిసిన వర్షం వల్ల పలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసిందని, దీంతో రైతులు ఆందోళన చెందకూడదన్నారు. తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో అన్ని 150 కొనుగోలు కేంద్రాలు తెరవబడి, 52 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం అయ్యాయని, ఇప్పటి వరకు, 3653.720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 686 రైతుల నుండి కొనుగోలు చేసినట్టు తెలిపారు. అన్ని కేంద్రాలలో సరిపడా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉన్నాయని, అకాల వర్షాల దష్ట్యా ఇంకా అవసరమగు చోట్ల టార్పాలిన్ కవర్లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయొద్దన్నారు. ధాన్యాన్ని వెంటవెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, నాణ్యతా ప్రమాణాలకి లోబడి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎప్పటికప్పుడు కొనుగోలు కేంద్రాలలో కొనుగోలను



పర్యవేక్షించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా జరగాలని, ఒక వేళ ఎక్కడైనా ఆకాల వర్షాలకు ధాన్యము తడిసినట్లైతే అట్టి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని పౌరసరఫరాల శాఖా అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టరాదని ఆదేశించారు. వార్తా పత్రికలలో వచ్చిన కేంద్రాలను అడిషనల్ కలెక్టర్, వెంకట్రామిరెడ్డి సందర్శించారు. వర్షానికి కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడవలేదన్నారు. ఎలాంటి నష్టము కూడా జరగలేదని తెలిపారు. రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్ల తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.

వరంగల్ ఎంపీ స్థానంలో ఎగిరేది గులాబీ జేండే

23న వరంగల్‌కు కేటీఆర్ రాక

మాజీ చీఫ్‌విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానంలో ఎగిరేది గులాబీ జండేనని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ హన్మకొండ అధ్యక్షుడు జిల్లా దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హన్మకొండ బాలసముద్రంలోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమా వేశంలో బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దాస్యం మాట్లాడుతూ ఈ నెల 23న హన్మకొండ హంటర్ రోడ్డులోని డీ కన్వెన్షన్ హాల్‌లో వర్ధన్నపేట కార్యకర్తల విస్తతస్థాయి సమావేశం నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీఆర్ హాజరుకానున్నారని తెలిపారు. 22న బీఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేస్తారని చెప్పారు. వరంగల్ తూర్పు, పశ్చిమ మీటింగ్‌లకు కేటీఆర్ హాజరు అవుతారని, కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. గత 10ఏండ్లలో



బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని విభజన హామీలైన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కాజిపేట్-కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులనే బీజేపీ కాంగ్రెస్ వాళ్లు బీఫార్మ్ ఇచ్చి పోటీలో ఉంచారని ఆరోపించారు.

అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి మారెపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ వరంగల్ పార మెంట్ స్థానాన్ని గెలుస్తున్నామని, 23వ తేదీన జరిగే వర్ధన్నపేట నియోజక వర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరవుతారని కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బీజేపీ పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ ఓ భూకబ్జాదారు అని ఆరోపించారు. ఆరూరి రమేష్‌ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గం చుట్టూ భూములు ఆక్రమించారని విమర్శించారు. అరూరిని ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ చుట్టూ భూములు అక్రమిస్తాడు అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ కుడా చైర్మన్లు సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జంగా రాఘవరెడ్డిని కలిసిన కడియం శ్రీహరి

వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

త్వరలో జరగబోయే వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో తన కుమార్తె గెలుపునకు సహకరించాలని కోరుతూ కడియం శ్రీహరి, ఆయన కూతురు వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి ఆదివారం కాజీపేట మండలం టేకులగూడెం గ్రామంలోని ఫామ్‌హౌస్‌లో తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్, గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డితో భేటీ అయ్యారు. కడియం కావ్య మాట్లాడుతూ అందరి సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని అందరి సహకారంతో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివద్ధికి కషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ జంగా రాఘవరెడ్డి వారిని పుష్పగుచ్చాలు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పిడుగుపాటుతో గీత కార్మికుడికి గాయాలు

నవతెలంగాణ-వేలేరు

పిడుగు పాటుకు వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. శనివారం ఉరుములతో కూడిన జల్లులు పడిన నేపథ్యంలో వత్తిలో భాగంగా ముంజ కుమారస్వామి (66) అనే గీత కార్మికుడు తాడి చెట్టుకు మోకువేసి ఎక్కబోయే తరుణంలో పక్కనే పిడుగుపడింది. పిడుగుపాటుకు ముంజ కుమార స్వామికి తీవ్ర గాయాలయ్యాయి. తోటి కార్మికుల సహాయంతో చికిత్స కోసం 108లో హాస్పిటల్‌కి తరలించారు.



సూచిక బోర్డుల ఏర్పాటు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట స్టేజీ నుండి ప్రగతిసింగారం వరకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు సంబంధిత కాంట్రాక్టర్ 50సూచిక బోర్డులను ఆదివారం ఏర్పాటు చేశారు. పాఠశాలల ముందు, బ్రిడ్జిల వద్ద, యూటర్న్ ప్రదేశాలలో ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా సూచిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానీపర్తి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం, శరత్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీటీసీ బత్తిని రజని సత్యనారాయణ అన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తారని, శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని గుర్తించి ఆరోగ్యశ్రీలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. కంటి సమస్యలు ఉన్నవారు తమ ఆధార్ కార్డుతో సంప్రదించి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించుకోవాలని ఎంపీటీసీ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2006-07 10వ తరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ అధ్యక్షతన విద్యార్థినీ,విద్యార్థులు వారి వారి చిన్న నాటి పాఠశాల స్మృతులను, జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆత్మీయ పలకరింపుతో ఆలింగనం చేసుకున్నారు. విద్యనేర్పిన గురువులు ప్రభాకర్, లింగారెడ్డి, బాలనర్సయ్య, నాగభూషణం, ప్రసాద్, లక్ష్మి, భవానీ, రత్నాకర్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కె.నర్సిరెడ్డి, కార్తీక్, మధు, రాజు, శ్రీశైలం, జహంగీర్, శ్రావణ్, కల్యాణి, రజిత, రజినీ, సమీన, వేల్పుల మహేష్, నరేష్, జి.నరేష్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జనగామ

పట్టణంలోని విజయ ఫంక్షన్ హాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల 1988-90 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ గురువులు ఫిజిక్స్ లెక్చరర్ ఎన్.సంజీవరెడ్డి మాట్లాడుతూ మూడున్నర దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థులు కలుసుకొని జీవిత మధుర ఘట్టాలను స్మరించుకోవడం అభినందనీయం అన్నారు. మీలాంటి విద్యార్థుల స్ఫూర్తి భావితరాలకు అందేలా సమాజ హితం కోరే సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా పూర్వ గురువు సంజీవ రెడ్డి విజయ దంపతులకు బంగారు ఉంగరం బహుకరించారు. అలాగే దేశ రక్షణతో పాటు జనగామ ప్రాంత ప్రజారోగ్య సురక్షణ కోసం విస్తృత సేవలు అందించిన కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి స్వరూపలను ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు.



రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రైతులెవరు ఆందోళన చెందొద్దని, దళారులను నమ్మి మోసపోవద్దని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) రోహిత్ సింగ్ అన్నారు. ఆదివారం జిల్లాలోని అడివికేశవపూర్,నర్మెట మండలంలోని బొమ్మకూరు, హనుమంతాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షం కారణంగా ఏమైనా ధాన్యం తడిసిన ఎడల ప్రభుత్వ మద్దతు ధరకే కొనుగోలు చేస్తామన్నారు. ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జిల్లాలోని మొత్తం 195 కొనుగోలు కేంద్రాల్లోని ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. అదే విధంగా రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర ఏ-గ్రేడ్ రూ. 2203, కామన్ గ్రేడ్ - రూ. 2183 పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, లారీలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు ఎక్కడా కూడా ఏ విధమైన నష్టం జరగలేదని వివరించారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్‌లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీటీ సీఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవిరాథోడ్



జిల్లా కలెక్టర్, డియంహెచ్ఓ డాక్టర్ హరీష్ రాజ్ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం ప్రభుత్వ, ప్రవేటు, ఆయుష్, ఆసుపత్రులు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని పాలకుర్తి ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రావిరాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 5 తనిఖీ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందాలకు డిప్యూటీ డిఎం సిహెచ్ఓ ప్రోగ్రాం స్థాయి అధికారిని నియమించడం జరిగిందన్నారు.

పాలకుర్తి ఆరోగ్య కేంద్రం పరిధిలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఒక బృందంగా డాక్టర్ రవిరాథోడ్ తనిఖీ అధికారిగా ఉంటారని వారు తెలిపారు. జిల్లాలో రిజిస్టర్ అయిన ప్రైవేట్ వాటిల్లో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తున్నారా..? లేదా..? రిజిస్టర్ అయిన వాటిలో కాలపరిమితి ముగిసిపోయినవి ఏమైనా ఉన్నాయా..? అని పరిశీలించి ఈ బృందాలు జిల్లాస్థాయి అధికారులకు నివేదిక అందిస్తారన్నారు. అలాగే ఏవైనా రిజిస్టర్ కానివి ఉన్నట్లయితే వాటిని ఎంత కాలం నుండి నడిపిస్తున్నారనే విషయాలు సేకరించి వాటిపై యాక్ట్ ప్రకారం తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ఐదు బృందాలకు ఒక్కొక్క బృందంలో ఐదు నుండి ఆరుగురు సిబ్బంది వైద్యాధికారుల పర్యవేక్షణలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బృందాలు 15 రోజుల సమయంలో తనిఖీలు నిర్వహించి నివేదిక పంపాలని జిల్లా అధికారి ఆదేశించినట్లు వారు తెలిపారు.



మృతుని కుటుంబానికి బీరప్ప పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రనికి చెందిన సుందేల అశోక్ శుక్రవారం రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు చిమ్ముల నరేందర్ రెడ్డి, నాయకులు పెండెం నాగేష్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే బలహీన వర్గాల అభ్యున్నతి

నవతెలంగాణ-లింగాలగణపురం

కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్, మండల ఇన్చార్జి సదానందం అన్నారు. ఆదివారం మండలంలోని నెల్లుట్ల, నాగారం, లింగాలగణపురం, బండ్లగూడెం, గుమ్మడవెల్లి, కొత్తపెల్లి, వడిచర్ల గ్రామాలలో పార్టీ సన్నాక సమావేశాలు ఆయా గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తిని అశోక్, రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బాబు, ఉపేందర్, మల్లేశం, నాగరాజు, రమేష్, రాజు, భాస్కర్, మూర్తి, మోహన్, సంపత్, అనిల్, బిక్షపతి, విజయ, మనోహర్, సాయి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గింజను కొనుగోలు చేస్తాం - రైతులు అధైర్య పడొద్దు

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రస్తుత సీజన్‌లో పండిన పంటనంత చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులెవరు అధైర్య పడద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ఆదివారం ఆయన యాసంగి 2023-24 పంట కాలానికి సంబంధించిన వరి ధాన్యం కొనుగోళ్ళపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిన్న మొన్న అకస్మాత్తుగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా పలు కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాలకు ధాన్యం తడిసిందని, ఈ విషయంలో రైతులు అధైర్య పడొద్దని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో అన్ని 195 కొనుగోలు కేంద్రాలు తెరవబడి, 180 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం అయ్యాయి. ఇప్పటి వరకు 24,423 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 4,382 రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగింది. అన్ని కేంద్రాలలో సరిపడు టార్పాలిన్ కవర్‌లు అందుబాటులో ఉన్నాయని,అకాల భారీ వర్షాల దృష్ట్యా ఇంకా అవసరమగు చోట్ల టార్పాలిన్ కవర్‌లు సమకూర్చాలని మార్కెటింగ్ శాఖను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి జాప్యం లేకుండా కొనుగోళ్ళు జరిపి ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని, మాయిశ్చర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, 100 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తీ చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిని, జిల్లా సహకార శాఖ అధికారి ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా జరగాలని, తడిసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని పౌరసరఫరాల శాఖా అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ధాన్యంలో ఎటువంటి కోతలు పెట్టరాదని ఆదేశించారు.నిన్న అకస్మాత్తుగా పడిన వర్షం కారణంగా చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట కొనుగోలు కేంద్రంలో 167 ధాన్యం బస్తాలు పాక్షికంగా తడవగా, నర్మెట మండలంలోని బొమ్మకూరు కొనుగోలు కేంద్రంలోని 25 బస్తాలు స్వల్పంగా తడవగా మిల్లులకు తరలించడం జరిగింది.

జిల్లా పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థ మేనేజర్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా సహకార శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ యుద్ధ ప్రాతిపదికన రైస్ మిల్లులకు పంపి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడం జరిగింది. రైతులు అధైర్యపడొద్దని, కొనుగోలు కేంద్రంలో ప్రతి గింజను కొనుగోలు చేస్తామని, రైతులు దళారుల వద్ద మోసపోకుండా కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అడుగంటిన జలాశయాలు - ఆందోళనలో రైతన్న

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

అడుగంటిన జలాశయాలు బిక్కిపోయిన బోర్లు.. ఎండుపోయిన పొలాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మట్టిని నమ్మిన రైతుకు ప్రకృతి నట్టేట ముంచినట్లు అయిందని రైతులు ఆవేదన వ్యకం చేస్తున్నారు. సరియైన నీటి వనరులు లేకపోవడంతో బోర్ల పైన ఆధారపడి పంటలు వేసిన రైతుకు నిరాశే మిగిలింది. చెరువులు, కుంటలలో జలాశయం అడుగంటి పోవడంతో రైతుకు నీటి ప్రధాన వనరైన బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో మండలంలోని మొక్కజొన్న, వరి పైర్లు ఎండిపోయాయి. వరి నాటు వేసిన సందర్భంలో బోరు నిండుగా వచ్చిన నీరు నేడు బోర్లు ఆగి... ఆగి...పోస్తున్నాయని రైతులు అంటున్నారు. దీనికి తోడు వాతావరణంలో కూడా ఎండ తీవ్రత పెరగడంతో బోర్లలోని నీరు అట్టడుగు స్థాయికి పడిపోయిందని రైతులు చెబుతున్నారు. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన దేవాదుల సాగునీటి కాలువకు పిల్ల కాలువలు తీసి నీరు అందించినట్లయితే ఇటువంటి ఇబ్బందులు మాకు రాకపోవచ్చునని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవాదుల అండర్ 4-ఎల్ కాల్వకు సరైన పిల్ల కాలువలు తీసినట్లైతే 12,704 ఎకరాల భూమి సాగుకు నీరు వచ్చేఅవకాశం ఉందని గణాంకాలు చెబుతున్నాయి. మండలంలో దాదాపు 50వేల ఎకరాల సాగుభూమి ఉంది. అంటే మండలంలో నాలుగో వంతు భూమి అండర్ 4-ఎల్ ద్వారా సాగు అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆరుగాలం కష్టపడినరైతుకు శ్రమ పోగా పెట్టిన పెట్టుబడి వచ్చే అవకాశం లేకపోవడంతో అన్నదాతలు దిగాలుగా ఉన్నారు. ప్రభుత్వం వెంటనే ఎండిన పొలాలను సర్వే చేయించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





అరె ఎకరం పారుతుంది : ఈర్ల కొమురయ్య, రైతు, తిరుమలగిరి




దాదాపు రెండు ఎకరాల వరి నాటు వేసినాము. ప్రస్తుతము అర ఎకరం వరకు చేతికి వచ్చింది. రెక్కల కష్టం పోతే పోనీ పెట్టుబడి చేతికి వచ్చే విధంగా లేదు. భూమిని నమ్మిన రైతుకు పంటకు సరిపడా నీరు ఇచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. ఎండిన వరి పొలంకు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలి.

నాలుగు ఎకరాలు వరి నాటు వేసినాము : ఉప్పునూతల పద్మ, రైతు



ప్రారంభంలో బోర్లు మంచిగా నీరు పోయడంతో నాలుగు ఎకరాలు వరిసాగు చేసినాము. చివరికి రెండు బోర్ల ద్వారా 10 గుంటల పొలం కూడా పార లేని స్థాయికి వచ్చింది. ఎండిన వరిపొలం పశువులకు మేపినాము. 50 వేలకు పైగా పెట్టుబడి ఖర్చు వచ్చింది. ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయం అందించాలి.

సింగారపు రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు



పాలకుల పాలన వైఫల్యం వల్లనే రైతులు ప్రతిఏటా నష్టపోతున్నారు. 20 ఏళ్ల క్రితం చేపట్టిన దేవాదుల కాలువలు పూర్తి చేసి కాలువల ద్వారా సాగునీరు అందించినట్లయితే రైతులకు ఎటువంటి సాగునీటి ఇబ్బందులు వచ్చేవి కావు. రైతు దేశానికి వెన్నెముక అని ప్రభుత్వాలు చెప్పుడే తప్ప రైతులకు వాస్తవంగా సాగునీరు అందించాలని తపన లేకపోవడం విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం సాగునీటికి అవసరమైన నిధులు కేటాయించి దేవాదుల కాలువల ద్వారా ప్రతి ఎకరాకు నీరు అందించే విధంగా కృషి చేయాలి. ప్రస్తుతం ఎండిపోయిన వరి, మొక్కజొన్న పంటలకు సర్వే నిర్వహించి ఎకరాకు 50,000 రూపాయల చొప్పున నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలి.

ప్రజాసేవకు పట్టం కట్టండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి



నవతెలంగాణ-జనగామ

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి గత 30 సంవత్సరాలుగా నిస్వార్థంగా ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్న ప్రజా సేవకుడు జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి కోరారు. ఆదివారం జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో ఆదివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎండి జహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ బిజెపి, బీఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు ఏనాడు ప్రజల కష్టసుఖాల కోసం సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయలేదన్నారు. కేవలం డబ్బులు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచి పదవిని అడ్డం పెట్టుకొని వ్యాపారాలు చేసుకునేటువంటి దోపిడి పార్టీల అభ్యర్థులను ఓడించాలని ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంటు ప్రజలను కోరారు. నియోజకవర్గంలో పరిశ్రమలు లేకపోవడంతో యువతకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. ప్రజా సేవకుడిని గెలిపించి చరిత్ర సృష్టించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్, జిల్లా కమిటీ సభ్యులు ఉపేందర్, నాయకులు మీట్యా నాయక్, కూరాకుల శ్రీనివాస్,బోడ రాములు, బోడ లక్ష్మయ్య, కాసాని సిద్దులు, దండు శీను, చామకూర రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

జనగామ కాంగ్రెస్‌లో కదనోత్సాహం..!



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దాదాపు దశాబ్దం తర్వాత కాంగ్రెస్‌కు పూర్వ వైభవం వచ్చినట్లయింది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత రాష్ట్రం ఇచ్చిన పార్టీగా అందరూ చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మనుగడకు కష్టాలు మొదలయ్యాయి ఉనికి కోసం పోరాడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుకోసం కార్యకర్తలు, నాయకులు నానా కష్టాలు పడి నిలదొక్కుకున్నారు. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆగడాలకు అంతుపొంతు లేకుండా పోయింది. ఇష్టానుసారంగా ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారు. కాంగ్రెస్ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందని ద్రాక్షగా మారాయి. పార్టీకి ప్రజలు దూరమవుతారా..? అన్నంత ఆవేదన వ్యక్తమైంది. కానీ సమాజంలో అట్టడుగు వర్గాలైన పేద, బడుగు, బలహీన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల అంతరాంతరాల్లో కాంగ్రెస్ పార్టీ గూడు కట్టుకొని ఉందనేది ఇటీవల జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికల్లో బట్టబయలైంది. అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ నేతల అంచనాలను తలకిందులు చేస్తూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా అధికారం చేపట్టింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటికీ స్థానికంగా జనగామ నియోజకవర్గంలో ఓటమి చెందడం నాయకులకు, కార్యకర్తలకు కొంత ఇబ్బందికరమైన విషయమే.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు జనగామ నియోజకవర్గంలో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోననే కాంగ్రెస్ పార్టీ ఓ వెలుగు వెలిగింది. చట్టసభలలో ప్రాతినిధ్యంతో పాటు పార్టీలను స్థానిక సంస్థలను, గ్రామపంచాయతీలన్నింటిని గెలుచుకొన్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవలి ఎన్నికల సమయంలో ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాల అమలు అధికారం చేతులు మారేలా చేసింది. 6 గ్యారంటీ పథకాల అమలు, అధికార మార్పిడి, భారీ వలసలు వంటి కారణాలతో కాంగ్రెస్ పార్టీలో జనగామ జిల్లాలో కథనోత్సవం కనిపిస్తోంది.

అందరి దారి కాంగ్రెస్ వైపే...

ఇటీవల జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలను ఊహించని మలుపు తిప్పాయి. ఎన్నికల తరువాత పరిణామాలు చాలా వేగంగా మారిపోయాయి. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర రాజధాని నుండి జిల్లా, నియోజకవర్గ కేంద్రం వరకు విస్తరించి ఉన్న బీఆర్ఎస్ కోటకు బీటలు బారాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గాలను మాత్రమే టీఆర్ఎస్ పార్టీ గెలుచుకుంది. కొద్ది రోజుల క్రితం స్టేషన్‌ఘన్పూర్ శాసనసభ్యులు, మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీ మంత్రి కడియం శ్రీహరి తన కూతురు కడియం కావ్యతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరడమే కాకుండా తన కూతురు కావ్యకు వరంగల్ లోక్‌సభ స్థానాన్ని ఇప్పించుకున్నారు. నియోజకవర్గంలో ఆయన అనుచరవర్గం అంతా ఆయన వెంటే వచ్చింది. జనగామ నియోజకవర్గంలో కూడా వలసలు వెల్లువెత్తాయి.

బీఆర్ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు పలువురు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జనగామ నియోజకవర్గం భువనగిరి పార్లమెంటు లోక్‌సభ పరిధిలో ఉంటుంది.

అక్కడి నుండి ఎన్ఎస్‌యూఐ నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. జనగామ నియోజకవర్గ పరిధిలోని ప్రాంతమైన మద్దూరు, చేర్యాల, కొమరవెల్లి, దూళ్మిట్ట తదితర ప్రాంతాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చారు. ఆయా ప్రాంతాలు జనగామ నియోజకవర్గమే అయినప్పటికీ సిద్దిపేట జిల్లా పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలపై కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి రాజకీయంగా మంచి పట్టు ఉంది. ఎందుకంటే అది ఆయన స్వస్థలం.

మరిపెడలో భారీ వర్షం

- ఈదురు గాలులు - ఉరుములు మెరుపులు
- అంధకారంలో గ్రామాలు - ట్రాఫిక్ ఇబ్బందులు
- ధాన్యం కాపాడుకునేందుకు రైతుల తండ్లాట

నవతెలంగాణ-మరిపెడ

మండలంలో ఆదివారం సాయంత్రం కొన్ని గ్రామాలలో భారీ ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీవర్షం కురిసింది. గత వారం రోజుల నుండి ఎండవేడికి అతలంకుతలం అయిన ప్రజలు అనుకోకుండా వచ్చిన ఈ భారీ వర్షానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. అబ్బాయి పాలెం, గాలివారిగూడెం, పిఎస్‌గూడెం, బీచురాజుపల్లి,ఎల్లారిగూడెం, ఉల్లేపల్లి, మరిపెడ (బంగ్లా), భారీ వర్షం పడగా, వీరారం, తండ ధర్మారం తదితర ప్రాంతంలో ఈదురు గాలులతో చిన్నపాటి వర్షం కురిసినట్లు సమాచారం.

ఈ వర్షం వస్తున్న సమయంలో కరెంటు పోవడంతో గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో అంధకారం నెలకొంది. రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. కాగా తండ ధర్మారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం రాశులకు రైతులకు పట్టాలు అందుబాటులో లేకపోవడంతో తడిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. అనుకోకుండా వచ్చిన అకాల వర్షానికి వాతావరణం చల్లబడింది. కాగా ఈ వర్షం రాకతో మరోపక్క రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు భయాందోళనకు గురవుతున్నారు.



కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-గూడూరు

మండలంలో కోబల్ తండా, చిన్న ఎల్లాపురం, భూపతిపేట,గ్రామాల నుండి బీఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి సుమారు 200 కుటుంబాలు ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు. ఇంటింటా ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మూడు గ్రామాలలో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు చిట్టే వెంకన్న, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మహబూబాబాద్
సోమవారం | ఏప్రిల్ 22, 2024 | www.navatelangana.com

పెద్దవంగర ఎంపీపీ కల్పనకు సన్మానం

నవతెలంగాణ-పెద్దవంగర



పెద్దవంగర ఎంపీపీగా బొమ్మరబోయిన కల్పన రాజు యాదవ్ ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆమెను ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, ఎర్ర సబిత, ఈరెంటి అనురాధ, బానోత్ విజయలు ఎంపీపీని ఆదివారం కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ సోమన్న నాయక్, ఈరెంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండుటెండల్లో మహిళ జీవన పోరాటం

నవతెలంగాణ-గూడూరు



మండుటెండల్లో మహిళా జీవన పోరాటం చేస్తుంది. తన జీవనం గడవాలంటే తప్పని సరిగా రోజు నమ్ముకున్న వృత్తి చేపల అమ్మకంపై అధారపడాల్సిందే. మండల కేంద్రానికి చెందిన బల్నూరి కేతమ్మ చేపలు విక్రయిస్తూ జీవనం కొనసాగిస్తుంది. ఆదివారం మధ్యాహ్నం తీవ్రమైన ఎండ సమయంలో కేతమ్మ ఎండను సైతం లెక్కచేయకుండా ద్విచక్ర వాహనం నడుపుకుంటూ ఏజెన్సీ గ్రామాలైన మట్టేవాడ, శ్రీ హనుమాన్ తండా, కొంగర గిద్ద, సురేష్ నగర్ తండాలకు అడవి మార్గంలో ధైర్య సాహసాలతో మహిళ ఎండను సైతం లెక్కచేయకుండా చాపలను విక్రయిస్తూ జీవన పోరాటం కొనసాగించడం ఆదర్శం నిలిచిందని చెప్పవచ్చు.



ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మాస్ లైన్ తొరూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న

నవతెలంగాణ-తొర్రూరు

భారత విప్లవద్యమాన్ని మలుపు తిప్పిన సిపిఐ (ఎంఎల్) ఏర్పడి 55 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఏప్రిల్ 22న గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. ఆదివారం తొర్రూర్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్క్స్ మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ జన్మదినాన్ని పురస్కరించుకొని 1969 ఏప్రిల్ 22న సిపిఐ ఎంఎల్ ఏర్పడిందని అన్నారు. 75 సంవత్సరాల నుండి దేశాన్ని పరిపాలిస్తున్న పాలకవర్గ పార్టీలు ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. పేదరికం, నిరుద్యోగం, వలసలు, ఆకలి చావులు, కులకర్షణలు, మత ఉన్మాదం రాజ్యం ఏలుతున్నాయని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా అమ్మివేసి ప్రజల జీవించే హక్కును కాల రాస్తున్నారని, ప్రశ్నించే గొంతులను అక్రమ కేసులు, జైలునిర్బంధాలతో రాజ్యమేలుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరిచి ఇతర పార్టీలను విమర్శించడం వరకే పరిమితం అవుతున్నారని అన్నారు. తాగు నీరు, కూలీల సమస్యలు దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్నాయని వీటన్నింటిపై పాలకులు దృష్టి పెట్టకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్, పెద్దవంగర, దంతాలపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి చింతా నవీన్, మండల నాయకులు గుగులోతు పూల్ సింగ్, వెంకటయ్య, యాకయ్య, బిక్షం అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయండి

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సోమా రాజశేఖర్

నవతెలంగాణ-తొర్రూరు

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 24న హన్మకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలో నిర్వహించే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ తొర్రూరు పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్ పిలుపు నిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డితో కలిసి సోమ రాజశేఖర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన 100రోజులలోనే ఇచ్చిన 6 గ్యారంటీలలో 5గ్యారంటీలను కాంగ్రెస్ అమలు చేసిందని, కేంద్రంలో 10ఏళ్లగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్పితే తెలంగాణ రాష్ట్రానికి, వరంగల్ జిల్లాకు చేసింది శూన్యం అని అన్నారు. దేశంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు దొంగరి శంకర్, కల్లూరి కుశాల్, బిజ్జాల అనిల్, ముద్దసాని సురేష్, మనోహర్, రాంబాబు, జలకం నవీన్, రమేష్, గుంజి నరసింహులు, పులా నాయక్, దేవుడు, రమేష్, మహేశ్వరి, అనిత, రాణి పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామంలో నాయిని శ్రీపాల్ రెడ్డి తల్లి ఉషాదేవి మృతి చెందగా వారి కుటుంబాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెల యాదవ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు, మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ పరామర్శిమంచారు. ఆదివారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె మృతి చెందడం ఎంతో బాధాకరమని, నేనాల గ్రామాభివృద్ధి కోసం ఆమె ఎంతో సేవ చేశారని, గ్రామానికి తీరని లోటని, వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆ గ్రామ ఎంపీటీసీ, ఎంపీటీసీల సంఘం రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య, సిబిఐ జిల్లా నాయకుడు విజయ సారథి రెడ్డి, సలగు పూర్ణచందర్, కుమ్మరికుంట్ల మౌనేందర్, క్రాంతి రెడ్డి, వీరన్న నాగరాజుతో పాటు మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు ఎర్త్ డే

- లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దవంగర

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు మండల కేంద్రంలో ఎర్త్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏదునూరి శ్రీనివాస్ అన్నారు. ఎర్త్ డే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పని గోవిందా..!

- మానుకోట బహిరంగ సభతోనే కాంగ్రెస్ సత్తా తేలిపోయింది
- మానుకోట గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం
- ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ విమర్శలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు పేదింట్లో ఆడబిడ్డ పెండ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని మాయమాటలతో ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం హామీ గోవిందా కొట్టిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కూడా గోవిందా కొట్టనుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో జనం ఎవరు రాక కాళీ కుర్చీలతో ఉన్న వేదిక వద్దకు వెళ్లలేక బస్సులోనే కూర్చొని ప్రజల కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండదని ఈ సంఘటనతోనే పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ ఉన్న బలంతో తేలిపోయిందని సత్యవతి రాథోడ్ అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పార్లమెంటు సన్నాహక సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రానికి మొదటిసారిగా వచ్చిన సీఎం ప్రజలకు ఏ ఒక్క మాట కూడా ఇవ్వకుండా చిల్లి గవ్వ కూడా ప్రకటించకుండా వట్టి చేతులు ఊపి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. ప్రజలను ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో మభ్యపెట్టి ఓట్లు వేయించుకొని గెలిచిన తర్వాత ఇప్పుడు పథకాల అమల్లో వాయిదాల పర్వం కొనసాగిస్తున్నారని ఎంపి కవిత ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ నాలుగున్నర నెలల కాలంలో ఒక్క రూపాయి మానుకోట అభివృద్ధికి తీసుకురాలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత ఎలాంటి అభివృద్ధికి హామీ ఇప్పించుకోలేని చేతకాని ఎమ్మెల్యేగా మురళి నాయక్ నిలిచాడని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో రైతుబంధు, రుణమాఫీ, ప్రతి ఇంట్లో మహిళలకు 2500 నెలకు ఆర్థిక సహాయం, కౌలు రైతుకు రైతుబంధు తదితర పథకాలను అమలు చేయకపోవడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకాన్ని కోల్పోయిందన్నారు. ప్రజలు ఇప్పుడు మళ్లీ కెసిఆర్ వైపు చూస్తున్నారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను నిలబెట్టిన కేసీఆర్ మళ్లీ ప్రజల కోసం కొట్లాడాలంటే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ కవితను గెలిపించాలన్నారు.

మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో నాకు వెన్నుపోటు పొడిచి ఓడ గొడితిరి.. ఇప్పుడు అధికారం కోల్పోతే ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుస్తుంది కదా.. మళ్లీ మనం తలెత్తుకొని తిరగాలంటే ఎంపీ ఎన్నికల్లో కవితను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఓలం చంద్ర మోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మార్క్ ఫెడ్ డైరెక్టర్ మర్రి రంగారావు, మండలాధ్యక్షులు నజీర్ అహ్మద్, కార్యదర్శి కమటం శీను, మార్కెట్ మాజీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, రావుల రవి చందర్ రెడ్డి, ఉకంటి యాకుబ్ రెడ్డి, ఆగే వెంకన్న, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సట్ల వెంకన్న, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్, ఆగ వెంకన్న, బొబ్బిలి మహేందర్ రెడ్డి, తరాల సంపత్, కూన భద్రాద్రి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందింది...

నెల్లికుదురు : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్లమెంటరీ ఎన్నికల భాగంలో సన్నాహక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ రైతుల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి కోట్లాది రూపాయలను కేటాయించారని, నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రైతుకు పెట్టుబడి ఎక్కువ ఇస్తానని చెప్పి ఇంతవరకు అసలు ఇచ్చిన దాఖలు లేవని అన్నారు. రైతులను రుణాలు తీసుకోండి డిసెంబర్ 9న మాఫీ చేస్తాను అని చెప్పి నేటి వరకు అటు రుణాలు మాఫీ చేయకపోవడం విచారకరమన్నారు. ఇటీవల జిల్లా కేంద్రానికి సీఎం వస్తే కనీసం జిల్లా అభివృద్ధి కోసం ఏం కేటాయించకపోవడం దారుణమని, గతంలో మాజీ సీఎం కేసీఆర్ వస్తే కోట్లాది రూపాయల నిధులు ప్రకటించి విద్యా, వైద్యంతోపాటు అన్ని రంగాల అభివృద్ధి కోసం నిధులు ప్రకటించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మాలోతు కవితకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాలలో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు ఎందుకు వేశామని అంటున్నారని మాజీ మంత్రి సత్యవతి అన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

- హాజరైన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని లునావత్ తండ (ఊల్లెపెల్లి) గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి విగ్ర ప్రతిష్ట కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అనంతరం రెడ్యానాయక్ మాట్లాడుతూ తండాల ప్రజలు సుఖ సంతోషాలతో వైభగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత మాజీ సర్పంచ్ లూనావత్ వీరమల్లు కవిత దంపతులు, స్థలదాత విలేందర్ జ్యోతి దంపతులు, మైక్ సెట్ దాత ఎల్.భోజ్యా, వెండి కిరీటం, కళ్ళు దాత ఎల్.రూప్లా, శటగోపం దాత లకావత్ బాల, హారతి పల్లెం దాత భానోతు నాగులు సునీత దంపతులు, కుందులు దాత లూనావత్ వీరన్న, 15వేల వెండి ఆభరణాల దాత మాలి ప్రతాప్ సింగ్ అన్నమ్మ దంపతులు, యూత్ అధ్యక్షులు లూనావాత్ సురేష్, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నిశ్చితార్థ వేడుకలకు హాజరైన నాయకులు

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని తండ ధర్మారం గ్రామంలో మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల ఆర్ అండ్ బీ ఎస్ఈ గుతులోతు వసంత్ కూతురు నిశ్చితార్థానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్, డాక్టర్ ప్రమీల, మాజీ మంత్రి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక్ బలరాం నాయక్‌లు నిశ్చితార్థ వేడుకలకు హాజరై ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ హాజరుకాగా ఆయన వెంట ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, మాజీ ఎంపీపీ గూగులోతు వెంకన్న, మాజీ సర్పంచ్ లక్ష్మీ లఘుపతిలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో డైరెక్ట్ కనెక్షన్ తొలగింపు

- నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రజలు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీలో మిషన్ భగీరథ అధికారులు అక్రమ నల్లాలను తొలగించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భూగర్భ జలాలు అడుగంటి పోతున్న సందర్భంలో పట్టణ వాసులకు అధికారులు గట్టి షాక్ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో గ్యామా తండా, బృందావనం కాలనీ, సేవా నగర్, తదితర ప్రాంతాలకు వెళ్లే మిషన్ భగీరథ డైరెక్ట్‌గా నడుస్తున్న కనెక్షన్లను జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మిషన్ భగీరథ అధికారులు మున్సిపాలిటీ అధికారులకు ముందస్తు సమాచారంతోనే తొలగించినట్లు తెలిసింది. ఈ కనెక్షన్ తొలగించి మూడు రోజులు అవుతున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించు కోటంలేదని గ్యమ తండా, సేవానగర్ ప్రజలు ఆరోపించారు. బృందావనం కాలనీ సేవానగర్ ప్రజలకు నీళ్లు రాక ఇక్కట్లకు గురవుతున్నట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులకు చెప్పిన వచ్చి చూసి పోతున్నారు తప్ప పరిష్కార మార్గం చూపడం లేదని పలువురు మహిళలు వాపోతున్నారు. దీనిపై మిషన్ భగీరథ అధికారులను వివరణ కోరగా గత నెలలోనే మున్సిపాలిటీ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు వారు తెలిపారు. ట్యాంకు లేకుండా మెయిన్ పైపులైనుకు డైరెక్ట్ కనెక్షన్లను వాటిని తొలగించి ట్యాంకులున్న ఏరియాకు నీరు అందే విధంగా చూడాలని అధికారుల ఆదేశించినట్లు మిషన్ భగీరథ అధికారి తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపాలిటీ అధికారులు స్పందించి వెంటనే తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు. లేని ఎడల ఆయా కాలనీవాసుల కాళీ బిందెలతో మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కాలనీవాసులు హెచ్చరించారు.



స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చెందిన కాసాని రాధిక ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన దాసరి రాధిక తండ్రి ఉప్పలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాసాని రాధిక, దాసరి రాధికలు కేసముద్రం విలేజ్ జెడ్పీ హైస్కూల్‌లో 2007-08లో పదవతరగతి చదివారు. ఈ రెండు కుటుంబాలు కష్టకాలంలో ఉండడంతో వారికి సహాయం అందించేందుకుపదవ తరగతి మిత్రులు విరాళాలను సేకరించారు. ఆదివారం ఈ రెండు కుటుంబాలకు రూ.11,016 చొప్పున, రూ.22,032లను ఆ బ్యాచ్‌కు చెందిన మిత్రులు దాసరి అశోక్, నాగెల్లి సుధీర్‌లు అందజేశారు. స్నేహితుల కోసం సహాయం చేయడానికి పలువురు గ్రామస్తులు అభినందించారు.

ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముసలయ్య

నవతెలంగాణ-బయ్యారం



కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీలు తక్కలపల్లీ రవీందర్‌రావు, సత్యవతి రాథోడ్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కానీ ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులు లేదని, పది సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నమ్మలేకనే ప్రజలు ఇంటికి పంపించారని, అటువంటి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే మాటలు మానుకోవాలని లేకుంటే ప్రజలే మరొకసారి గట్టిగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆయన భాష గురించి, ఆయన పరిపాల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌లో నాయకులకు లేదని, ముఖ్యమంత్రి కాలిగోటికి కూడా ఎవరు కూడా సరిపోరని ఘాటుగా వాఖ్యలు చేశారు. మహబూబాబాద్ సభ విజయవంతం కావడాన్ని చూసి ఓర్వలేకే ఇటువంటి వాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద పిట వేయడం ఖాయమని రాష్ట్రంలో 15 సీట్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పక్కా అని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం పక్కా అని ఇక బీఆర్ఎస్ మూట ముల్లె సర్దుకొని ఇంట్లో కూర్చోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, జిల్లా కార్యాదర్శి ములుకురి వీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గాడదుల కేతమల్లు, తమ్మిశెట్టి వెంకటపతి, మాజీ సర్పంచ్ బోడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మండలంలో విచీన గాలి దుమారంతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-గార్ల

మండలంలో ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా విచీన గాలి దుమారంతో మండల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు వచ్చి గాలి దుమారం చెలరేగి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడటంతో జనజీవనం స్తంభించిపోయింది. గత మూడు వారాల నుండి తీవ్రమైన ఎండలు, వడగాలులు, ఉక్క పోతతో అల్లాడిన ప్రజలు ఒక్క సారిగా మండలంలో కురిసిన వర్షం కారణంగా వాతావరణం చల్లబడటంతో వేడి గాలుల నుండి ప్రజలు ఉపశమనం పొందారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-చిన్నగూడూరు



మండలంలోని గుండంరాజు పెల్లి గ్రామానికి చెందిన తండ్రి, కొడుకులు జక్కుల హరీష్ (35) అతని కుమారుడు జక్కుల తేజ (5) బాలుడు ఇద్దరు కలిసి ఆదివారం బైక్ పై వస్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తండ్రి కొడుకులు అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకుని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి మృత దేహాలకు నివాళులర్పించారు. తండ్రి కొడుకుల అంత్యక్రియలను చూడడానికి పక్కన గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అంత్యక్రియలను చూసిన మహిళలు కంటతడి పెట్టడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పెద్దంపేట గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో మహదేవపూర్ సీఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్సై చక్రపాణి, సివిల్, సీఆర్పీ ఎఫ్ సిబ్బందితో కలిసి కమ్యూనిటీ పోలీసింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్, ఎన్నికలు, గుడుంబా నియంత్రణ వంటి పలు అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం కిష్టరావుపేట గ్రామంలో గుడుంబా నియంత్రణ పట్ల అవగాహన కల్పించారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మేడిగడ్డ బ్యారేజీ వద్ద తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద మహదేవపూర్ ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం పోలీసులు తనిఖీలు చేపట్టారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా డబ్బు మద్యం ఇతర అసాంఘిక శక్తుల కార్యకలాపాల గురించి వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలి పెట్టారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా ట్రాన్స్‌ఫార్మర్స్ ?

- కంచెలు అమర్చకపోవడంతో మృత్యువాత పడుతున్న మూగజీవాలు
- పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు పలు గ్రామాల్లో కంచెలు లేని ట్రాన్స్ ఫార్మర్స్ ప్రమాదంలో మూగజీవాలు యథేచ్ఛగా మత్యువాత పడుతున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు పశువుల కాపర్లు, యజమానులు వాపోతున్నారు .రెండు, మూడు రోజులకో మూగజీవి విద్యుద్ఘాతంతో మృత్యువాత పడుతున్నట్టు పశువుల కాపర్లు చెబుతున్నారు. విద్యుత్ ప్రదాలకు మూగ జీవాల చనిపోతూ పశు పోషకులు నష్టపోతున్న నేపథ్యంలో ప్రమాదకరమైన ట్రాన్స్‌ఫార్మర్స్ చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పశు యజమానులు పలు సార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇందుకు ఆదివారం తాడిచెర్ల గ్రామంలో గొడుగు రవికి చెందిన రూ.40వేల విలువైన పాడి ఆవు మేత మేసుకుంటు వెళ్లి ప్రమాదవశాత్తు బీసీ కాలనీలో కంచె లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ సపోర్టు వైర్‌కు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే ఆవు మృత్యువాత పడింది. దీంతో ఆవు యజమాని కన్నీరుమున్నీరైయ్యాడు.ప్రధాన రహదారుల పక్కనున్న ట్రాన్స్ ఫార్మర్స్‌కు విద్యుత్ శాఖ అధికారులు కంచెలు ఏర్పాటు చేయడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో ముగజీవాల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఆర్థికంగా తనకు నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. తాడిచెర్లలో ఎక్కువగా పెంజర్ కట్ట పక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అనేక మూగజీవాలు మృతిచెందాయని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

పశువుల అక్రమ రవాణాను అరికట్టిన పోలీసులు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా పోలిస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం అక్రమ రవాణా అవుతున్న పశువులను కాపాడడం జరిగిందని ఎస్ఐ ఏ కమలాకర్ ఆదివారం తెలిపారు. సిబ్బందితో కలిసి పోలిస్ స్టేషన్ పరిధి లోని గోవిందరావుపేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించారు. గ్రామంలో 3గూడ్స్ వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న పశువుల తో ములుగు వైపు వెళుతున్న వాహనాలను వెంబడించి పట్టుకున్నారు. వాహనాలలో 54 పశువులు అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. నిందితులు ఐదుగురు బుదరావుపేటకు చెందిన గుగులోత్ బాలాజీ, కొమ్మాలకు చెందిన ధరమ్ సోత్ శ్రీను, పల్లె ప్రభుదేవ, మల్లంపల్లికి చెందిన ఎదునూరి యుగేందర్, జంగాలపల్లికి చెందిన కనకమ్ నరేష్‌ను విచారించగా చర్ల మండలం నుండి పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు అంగీకరించారు. నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై కమలాకర్ తెలిపారు. పశువుల అక్రమ రవాణాకు పాల్పడితే చర్చలు తీసుకుంటామని, ఇకపై ఎవరు ఇలాంటి పనికి పూనుకోవద్దని హెచ్చరించారు.

ప్రభుత్వం అండగా ఉంటుంది

- బాధితుడికి మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ



నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాటారం మండలంలోని శంకరంపల్లి (గంట్లకుంట) గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ రాజునాయక్ ఇటీవల గుండెపోటుతో హన్మకొండ లోని మాక్స్ కేర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్‌బాబు ఆదివారం బాధితుడితోపాటు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాజునాయక్‌కు మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చిన్నారి అక్షయకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నవ తెలంగాణ-భూపాలపల్లి

అధైర్య పడొద్దని, చిన్నారి అక్షయకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. చిన్నారి తల్లిదండ్రులకు నేరుగా ఫోన్ చేసి భరోసా ఇచ్చారు. వివరాల్లోకెళ్తే... జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి పట్టణంలోని ఎల్బీనగర్‌కు చెందిన కాజీపేట నరేష్, సుమలత దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. గత సంవత్సరం దీపావళి వేడుకల సమయంలో తన అన్నయ్య టపాకాయలు కాలుస్తుండగా ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న చిన్నారి అక్షయ(7) బట్టలకు అంటుకుని రెండు కాళ్లు, నడుం వరకు తీవ్రంగా కాలి గాయ పడింది. ఎంజీఎం ఆస్పత్రిలో వైద్య సేవలు అందించారు. అక్షయ పూర్తిగా కోలుకోలేదని, రెండు కాళ్లలో ఒక కాలికి ఆపరేషన్ చేయాల్సి వస్తుందని వైద్యులు తెలిపారని, దీనికి కనీసం రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చిన్నారి తండ్రి నరేష్ చెప్పాడు. ఈ విషయమై పాపకు వైద్య సేవలపై స్పందించిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తక్షణమే పాపకు వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. వైద్యాధికారుల సలహా మేరకు ఇక్కడ సాధ్యపడకపోతే మెరుగైన వైద్య సేవలకు హైదరాబాద్ పంపిస్తామని అందుకు అయ్యే ఖర్చులు చెల్లిస్తామని పాప తల్లిదండ్రులతో ఫోన్‌లో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందిస్తామని ధైర్యం కల్పించారు.

కాకతీయ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

- టీజీ సెట్‌కు నలుగురు ఎంపిక



నవతెలంగాణ-చిట్యాల

టీజీ సెట్ ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం ప్రకటించిన ఎంట్రన్స్ టెస్ట్‌లో చిట్యాల మండల కేంద్రానికి చెందిన కాకతీయ హై స్కూల్ విద్యార్థినిలు ప్రతిభ చాటారు. ఏడుగురు విద్యార్థినిలు పరీక్షలకు హాజరు కాగా నలుగురు విద్యార్థినిలు ఎంపికైనట్లు కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ రాజమహమ్మద్ తెలిపారు. తమ పాఠశాల నుండి కోరే రితిక మూసాపురి వైష్ణవి, చింతల సహస్ర, సంద శ్రీనివిత వివిధ గురుకులాలలో సీట్లు పొందినట్లు తెలిపారు. అనంతరం సదరు విద్యార్థులను అభినందించారు. ఈ సమావేశంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మొహమ్మద్ హఫీజ్, పాఠశాల డైరెక్టర్ ఫర్హీన్ అజ్మీ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల వలయంలో సంక్షేమ వసతి గృహాలు

- సమయపాలన పాటించని వార్డెన్స్‌పై చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె రాజు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

సంక్షేమ వసతి గహాలలో సమస్యలు నెలకొన్నాయని రెగ్యులర్‌గా రాకుండా సమయపాలన పాటించని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లోని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హాస్టల్‌లో చదువుకునే విద్యార్థులకు కనీసం మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకపోవడంతో అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో నీటి సమస్య ఏర్పడుతుందని, కొన్ని సార్లు విద్యార్థులకు తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. విద్యార్థులు బయటకు వెళ్లి మంచినీరు తాగే పరిస్థితి నెలకొంటోందని అన్నారు. ఇలా అనేక సమస్యలు సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్నాయని, వెంటనే కనీస మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



బస్వరాజుపల్లిలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బస్వారాజుపల్లి గ్రామంలో ఆదివారం శ్రీహిత స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ పాశం నాగరాజు ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరై వైద్య సేవలు పొందారు. రక్త పరీక్షలతోపాటు మందులు పంపిణీ చేశారు. మండలంలోని నగరంపల్లి గ్రామానికి చెందిన నాగరాజు ప్రభుత్వ పాఠశాలలో చదివి అంచలంచలుగా ఎదుగుతూ ఎండి జనరల్ ఫిజీషియన్‌గా కొనసాగుతున్నాడు. కేరళ రాష్ట్రంలో పనిచేసి వరంగల్‌కు వచ్చారు. తన పుట్టిన మండలంలో వైద్య సేవలు చేయాలనే సంకల్పంతో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వారం రోజుల క్రితం నగరంపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు. చేశానన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లాలో కూడా దశలవారీగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తానని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆరూరి రమేష్‌ను అధిక మెజార్టీతో ఆదరించాలి : బీజేపీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను అధిక మెజార్టీతో ఆదరించాలని బీజేపీ భూపాలపల్లి మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి కోరారు. ఆదివారం భూపాలపల్లి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్, మెయిన్ రోడ్, రెడ్డి కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బట్టు రవి, అర్బన్ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రామ్ రెడ్డి, అర్బన్ ఉపాధ్యక్షులు కోరే సుధాకర్ , బూత్ అధ్యక్షులు సారయ్య, రవి, సునిల్, రాజ్ కుమార్, నరసింహమూర్తి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.





ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన భవన ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని జాకారం సమీపంలో ములుగు జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన భవనంను జిల్లా అధ్యక్షులు వేములపల్లి రాజు, కమిటీ సభ్యులు, లారీ ఓనర్స్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో భవన నిర్మాణం చేపట్టినట్టు చెప్పానరు. ములుగు పట్టణంలో లారీ ఓనర్స్‌కు లారీలను పార్కింగ్ చేసుకునేందుకు స్థలం లేక చాలా ఇబ్బందులను ఎదురుకునేవారని తెలిపారు., అలాంటి సమస్యలను ఎదుర్కోకుండా సొంత స్థలం ఏర్పాటు చేసుకుని భవన నిర్మాణం, వాహనాల పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవన నిర్మాణానికి సహకరించిన జిల్లా లారీ ఓనర్స్ అందరికీ అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరింత అభివద్ధి చెందేందుకు ఓనర్స్ అందరూ సహకరించాలని రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోనేరు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు షేక్ ఖాజా పాషా, జనరల్ సెక్రెటరీ సుంకర రంగ రామకష్ణ, జాయింట్ సెక్రటరీ మంచోజు బ్రహ్మాచారి, సయ్యద్ కుతుబుద్దీన్, బద్దం దామోదర్ రెడ్డి, హరికష్ణపు కరుణాకర్, సహాయ కమిటీ కోడే రాంబాబు, తుమ్మ సంజీవరెడ్డి, ఎడవల్లి వెంకటరెడ్డి, ఎర్రం సమ్మయ్య, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.


నమ్మి మోసపోయాం : వీరారెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

వైఎస్సార్‌టీపీ అధినేత షర్మిల మాటలు నమ్మి తనతోపాటు తన కుటుంబం మోసపోయిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మందడి వీరారెడ్డి ఆరోపించారు. ఆదివారం వీరారెడ్డి దంపతులు నవతెలంగాణ ఎందు గోడు వెళ్ళబోసుకున్నారు. వైఎస్ఆర్టీపీ ఆవిర్భావం నుండి మొన్నటి వరకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేశామని అన్నారు. షర్మిల పాదయాత్ర లోనూ , హైదరాబాద్ తదితర ప్రాంతంలో సభలు సమావేశాలు నిర్వహిస్తే మండలం నుండి ప్రైవేటు వాహనాల్లో కార్యకర్తలను తరలించామన్నారు. వాహనాలు, కార్యకర్తల భోజన ఖర్చులు ఇతర ఖర్చులు భరించి పార్టీని ముందుకు నడిపించామన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి, వర్థంతి సందర్భంగా భారీ స్థాయిలో సభలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాలను చేపట్టామన్నారు. దీంతో తాము ఆర్థికంగా నష్టపోయామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పక్షవాతం వచ్చి ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు 1993-94 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 30 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బాల్య మిత్రులందరు కలుసుకొని పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అందరూ కలిసి కమిటీగా ఏర్పడి భవిష్యత్తు ప్రణాళిక కోసం కార్యాచరణ ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం తిరుపతిగౌడ్, బొట్ల కష్ణంరాజు, అంకం చంద్రమౌళి, గుర్రాల శ్రీనివాస్‌రెడ్డి, గుంటోజీ సదానందం, చిలుమోజు భాస్కర్,బందారపు తిరుపతి గౌడ్, నారగాని ప్రసాద్, నారగాని లక్ష్మణ్, కుక్క ముడి సంపత్, అల్లం స్వామి,మార్క కుమారస్వామి, గొట్టె పురుషోత్తం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్హార్‌లో విచ్చలవిడిగా గం(ఎం)జాయ్ !

- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో గంజాయి గుప్పుమంటోంది. పట్టణాల నుంచి పల్లెలకు చాపకింద నీరులా విచ్చలవిడిగా వ్యాపిస్తోంది. ఎక్కువ శాతం యువకులు, విద్యార్థులు మత్తుకు అలవాటు పడి జీవితాలను దుర్భరం చేసుకుంటున్న పరిస్థితి నెలకొంది. భూపాలపల్లి, వరంగల్, గోదావరిఖని తదితర ప్రాంతాల నుంచి మండలానికి రవాణా అవుతున్న గంజాయిని పలువురు రహస్యంగా కొనుగోలు చేస్తున్నారు. మండలంలో ఎక్కువగా తాడిచెర్ల, కొండం పేట, మల్లారం, పెద్దతూండ్ల, గాదంపల్లి, అద్వాలపల్లి, దుబ్బపేట, రుద్రారం, నాచారం, ఆన్‌సాన్‌పల్లి గ్రామాల్లో గంజాయిని రహస్యంగా విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గంజాయిని యువకులు, విద్యార్థులు కొనుగోలు చేసి సిగరెట్లలో నింపుకొని రహస్యంగా తాగుతున్నారు. గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు దష్టి సారించిన ప్పటికి రవాణ ఆగడం లేదు. సామాజిక, మాధ్యమాల వేదికగా అక్రమార్కులు యథేచ్ఛగా గంజాయి దందా కొనసాగిస్తున్నారు. పట్టణాల నుంచి ఎండు గంజాయి మండల కేంద్రానికి పెద్దయెత్తున సరఫరా అవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. పోలీసులు అడపాదడపా దాడులు చేయగా ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నట్టు విమర్శలొస్తునఆనయి.

వ్యసన పరుల్లో యువకులే...

మండలంలో ఎక్కువగా వ్యసన పరులుగా మారుతున్నవారు, రవాణా చేస్తున్నవారిలో యువకులే ఉంటున్నారు. వీరిలో విద్యార్థులు, యువకులు,కూలీలు తక్కువశాతంలో ఉంటున్నారని తెలుస్తోంది. కొదరు జల్సాల కోసం, జీవనోపాధి కోసం గంజాయి వ్యాపారుల ఉచ్చులో ఇరుకున్నట్టు తెలిసింది. 10 గ్రాముల గంజాయికి రూ.200 నుంచి రూ.300 వరకు కొనుగోలు చేసి నాలుగింతల ధరలకు విక్రయిస్తున్నట్టు సమాచారం. మండలంలో కొందరు యువకులు రహస్యంగా ఇంటి పెరటిలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు, కొన్ని చిన్న కిరాణ దుకాణాల్లో సైతం చిన్న ప్యాకెట్లుగా సిగరెట్లలో పెట్టి విక్రయిస్తున్నట్టు ఆరోపణలొస్తున్నాయి.ఎక్కువగా నిర్మానుష్య ప్రాంతాలు,పురాతన ఇండ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో, మైదానాల్లో, ప్రధాన రహదారుల పక్కనున్న కల్వర్టులపై, శివారు ప్రాంతాలను అడ్డాలు చేసుకొని రాత్రి వేళల్లో గంజాయి పీలుస్తుండడం గమనార్హం. ఆయా శాఖలకు చెందిన కొందరు అధికారులకు తెలిసి పట్టుకోవడానికి వెళ్లగా గంజాయి పిలుస్తున్న, అక్రమ రవాణా చేస్తున్న,అమ్ముతున్న, అడ్డాలవారు ఇస్తున్న మామూళ్ల మత్తులో మునుగుతున్నారనే విమర్శలు బహి రంగంగానే వినిపిస్తున్నాయి. ఇప్పటికైన భూపాలపల్లి, కాటారం పోలిస్, ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపడితే పెద్ద ఎత్తున గంజాయి ముఠాను గుట్టురట్టు చేయడమే కాక రవాణా చేస్తున్న అక్రమార్కులను పట్టుకునే అవకాశం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుద్ఘాతంతో పూరిల్లు దగ్ధం

నవతెలంగాణ-వెంకటాపురం



మండల పరిధిలోని యాకన్న గూడెం గూడెం గ్రామంలో విద్యుత్ షార్ట సర్కిట్ తో పూరిల్లు దగ్ధమైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం ... యాకన్నగూడెం గ్రామనికి చెందిన గోగుల పాటి రాణి ఇల్లు ఆదివారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో విద్యుత్ షార్టు సర్కిట్ చోటు చేసుకుని పూరిల్లుకు మంటలు చేలరేగాయి. గమనించిన గ్రామస్తులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఇల్లు పూర్తిగా కాలి బూడిదైయ్యింది. ఈ ప్రమాదంలో రూ.40 వేల నగదు, లక్ష రూపాలయ విలువ చేసే బంగారం, బియ్యం మొత్తం సుమారు రూ.3లక్షల50 వేల ఆస్తి నష్టం వాటిల్లినట్టు తెలిపారు. బాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నేడు నెక్కొండలో బీఆర్ఎస్ విస్తృత సమావేశం

నవతెలంగాణ-నెక్కొండ

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం నేడు సోమవారం నెక్కొండలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి పార్టీ నేతలు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య కోరారు. ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉప సర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్‌లు, బీఆర్ఎస్ గ్రామ కమిటీలు పార్టీ అనుబంధ సంఘాలు సమావేశానికి హాజరు కావాలన్నారు. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ మానుకోట అభ్యర్థి మాలోత్ కవిత పాల్గొంటారని తెలిపారు. సన్నాహక సమావేశం మధ్యాహ్నం 3గంటలకు నెక్కొండ మండల కేంద్రంలోని నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వచనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన వంగ సాయిలు కుమార్తె కవిత-రఘునందన్ వివాహ మహోత్సవంలో ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, ఓరుగంటి శ్రీనివాస్, గురవార్ రావు, పల్లెపాటి శ్రీనివాస్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్తె హరిప్రియ-లీగరిష్, ధర్మ రావు పేట గ్రామంలోని బిఆర్ఎస్ నాయకులు ఎలికట్టే రమేష్ కుమారుని వివాహ వేడుకలకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఓడిసిఎంఎస్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, భిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, ఎంపీటీసీ షేక్ సుబాన్బి మౌలానా, తాజా మాజీ సర్పంచులు గుగులోతు సుమన్, భాష బోయిన ఐలయ్య, గొర్రె కవిత రవి, లావుడ్య రమేష్, వెన్ను శతి పూర్ణచందర్, గ్రామ పార్టీ భాద్యులు ఉన్నారు.

ఉపాధి హామీ కూలి మృతి

నవతెలంగాణ-మహాదేవపూర్



మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలి బాల్నే సమ్మయ్య(58) వడదెబ్బకు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే మూడు రోజుల క్రితం ఉపాధి హామీ కూలికి పోయి వడదెబ్బకు గురై మధ్యలోనే ఇంటికి వచ్చాడు. వెంటనే కుటుంబ సభ్యులు అదే రోజు కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి డాక్టర్లు పరీక్షించి ఆదివారం వరంగల్ ఎంజీఎంకు రెఫర్ చేయగా తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విషయమై ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వివరణ కోరగా మూడు రోజుల క్రితం ఉపాధి హామీ పనికి వచ్చిన మాట వాస్తవమేనని తెలిపారు.

పీఏసీఎస్ చైర్మెన్ చల్లా ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం మండలంలో పలు వివాహాది శుభాకార్యల్లో పీఏసీఎస్ చైర్మెన్ చల్లా నారాయణ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గారెపల్లి గ్రామానికి చెందిన వెన్నపురెడ్డి రాజేశ్వరి-మల్లారెడ్డి కుమార్తె ప్రత్యూష రెడ్డి-రాజేందర్ రెడ్డి వివాహం ఆదివారం జరిగింది. ఏవీఎస్ ఫంక్షన్ హాల్‌లో గుండ్లపల్లి లక్ష్మి-రమేష్ కుమార్తె రాధిక-కుమారస్వామి వివాహం జరిగింది. బొక్కల లీలరాణి-ప్రభాకర్ రెడ్డి ఉపాధ్యాయుల కుమార్తె స్ఫూర్తి-నరేష్ రెడ్డి వివాహ వేడుక జరిగింది. వేడుకల్లో చల్లా నారాయణరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

మాదిగ బహుజనులు బీజేపీని ఓడించాలి

ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి



మాదిగ బహుజనులు ఐక్యమై బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని ఆర్ఎస్పి రాష్ట్ర కమిటి సభ్యుడు, వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75ఏండ్లు అయినా, రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ ద్వారా ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా లబ్ధి పొందిన మాదిగ బహుజనులు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించి రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని చెపుతున్న ఆ పార్టీకి భారత రాజ్యాంగం ఇచ్చిన ఓటు ద్వారానే మాదిగ బహుజనులు బుద్ధి చెప్పాల్సిన అవసరముందన్నారు. మనిషిని మనిషిగా చూడలేని మనుధర్మ శాస్త్రాన్ని అంబేద్కర్ తగలబెట్టి భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు హక్కులు పొందపర్చగా తిరిగి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్న బీజేపీని భూస్థాపితం చేయాలని కోరారు. మోడీ పది సంవత్సరాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నించిన మేధావులను కవులను రచయితల పై అక్రమ కేసులు బనాయిస్తూ నియంతత పాలన కొనసాగిస్తున్న మోడీ కి ఈ ఎన్నికలలో మాదిగ బహుజనులు గుణపాఠం చెప్తారనిహెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలభారత రైతు సంయుక్త సభ వరంగల్ జిల్లా కన్వీనర్ మల్లెపాక చంద్రమౌళి,ఆర్ ఎస్ పి నాయకులు దుబ్బర సురేందర్,కే శేషునాథ్ పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ దాడులు.. ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు



మండల కేంద్రంలో అనుమతి లేని బెల్ట్‌షాపుల్లో అక్రమ మద్యం అమ్మతున్నరన్న పక్కా సమాచారంతో బెల్ట్ షాపులపై టాస్క్ ఫోర్స్ బందం ఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మండల కేంద్రానికి చెందిన ఎండీ అమ్జద్ పాషా వద్ద రూ.12వేల విలువ గల మద్యం బాటిళ్లను, సాంబయ్య వద్ద రూ.4వేల విలువ గల మద్యం బాటిళ్లను టాస్కోర్స్ బందం స్వాధీనం చేసుకుని వారిని స్థానిక పోలీసులకు అప్పగించారు. అమ్జద్‌పాషా, సాంబయ్య ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజేష్‌రెడ్డి తెలిపారు.

500గ్రాముల గంజాయి పట్టివేత

ఐదుగురు అరెస్ట్

నవతెలంగాణ-వెంకటాపురం



మండల శివారులో ప్రభుత్వ నిషేధిత గంజాయి సేవిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచార మేరకు ఆదివారం ఎస్సై ఆర్ అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించి 500గ్రాముల గంజాయి పట్టుకుని ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు సీఐ బండారు కుమార్, ఎస్సై ఆర్ అశోక్ తెలిపారు. స్థానిక పోలిస్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని చొక్కాల గ్రామ శివారులోని రాచపల్లి రహదారి సమీపంలో ఉన్న స్మశాన వాటికలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అక్కడ అనుమానితులుగా ఉన్న ఐదుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. గమనించిన పోలీసులు వారిని పట్టుకుని విచారించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలానికి చెందిన రోహిత్ ప్రైవేటు ఉద్యోగి, అదే మండలం చెందిన మెకానిక్ జాబిర్, వెంకటాపురం మండలం తొక్కల గ్రామానికి చెందిన కార్తీక్, వెంకటాపురం మండలం చెందిన ఉపేందర్లుగా గుర్తించారు. వారిని తనిఖీ చేయగా అరకేజీ గంజాయి లభ్యమైంది. వారి నుంచి మూడు సెల్ ఫోన్లు, సుమారు రూ.9250 విలువైన గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని అరెస్ట్ చేసినట్లు సీఐ, ఎసక్సై పేర్కొన్నారు. యువత మత్తుమందుకు బానిసలు కావద్దని తెలిపారు. గంజాయికి అలవాటు పడి యువత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. గంజాయి, విక్రయించినా, కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిన్నారిని ఆశీర్వదించిన కుడా చైర్మన్ ఇనగాల

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని నీరుకుళ్ల మాజీ సర్పంచ్ ఉడుత సంగీత మహేందర్‌ల కుమార్తె శారీ ఫంక్షన్‌కు వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం ఇనగాల చారిటబుల్ ట్రస్టు ద్వారా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు వర్షం వరుణ్ గాంధీ ఆత్మకూరు మాజీ సర్పంచ్ శ్యామెల్, కాంగ్రెస్ నాయకులు ఎంకతాల రవీందర్, అంబటి రాజస్వామి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.